రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# గులాబీ దండు దండయాత్ర



వికారాబాద్‌లో చేపట్టిన నిరసన ర్యాలీలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ నిరసన ర్యాలీలు, ధర్నాలు**

**తాండూరులో 420 హామీల భారీ ఫ్లెక్సీ**

**420 అడుగుల బ్యానర్‌తో ఘట్‌కేసర్, షాద్‌నగర్‌లో పదర్శన**

**జవహర్‌నగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల తోపులాటతో ఉద్రిక్తత**

**వెయ్యి రోజుల పాలనలో దగా పడిన తెలంగాణ**

**ఉపాధి లేక యువత, రైతులు వంచన**

**సర్కార్ మెడలు వంచి గ్యారెంటీలను అమలు చేయిస్తాం**

**ప్రజా బాకీ వసూలు చేసేవరకు పోరాటం ఆగదు**

**ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలననే కోరుకుంటున్నారు**

**ధైర్యం ఉంటే కొడంగల్ నుంచే రేవంత్ పోటీ చేయాలి**

**వేర్వేరు చోట్ల బిఆర్ఎస్ నేతల సవాల్**

2లో

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందంటూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బుధవారం నిరసన జ్వాలలు మిన్నంటాయి. వివిధ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ముఖ్య నేతల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై సమరశంఖం పూరించారు.

# అలియాబాద్‌లో లారీ బీభత్సం

### షాపుల మీదకు దూసుకువెళ్లడంతో ఉలిక్కిపడిన స్థానికులు
### మూడు ద్విచక్రవాహనాలు ధ్వంసం
### బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు

**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** అలియాబాద్ చౌరస్తా వద్ద ఓ లారీ సిద్దిపేట్ వైపున నుంచి నగరానికి వెళ్తూ అతివేగంగా వస్తూ షాపుల ముందు గల వాహనాలను ఢీకొంటూ షాపుల వద్దకు చేరినట్లు జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో షాపుల ముందు పార్కింగ్ చేసిన బైక్‌లు దెబ్బతిన్నట్లు, షాపులపైకి దూసుకరావటంతో షెటర్స్ సైతం డ్యామేజ్ అయినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాద ఘటనపై జగ్గంగూడ గ్రామానికి చెందిన మనిగండ్ల చంద్రశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్, బాధితుల కథనం సిద్దిపేట్ వైపున నుంచి నగరానికి లారీ నెంబరు ఎంహెచ్40బిజి4544గల వాహనం వెళ్తూ అలియాబాద్ చౌరస్తా వద్దకు చేరుకోగానే అతివేగంగా లారీ వస్తూ చౌరస్తా వద్ద గల షాపుల మీదకు దూసుకవెళ్తూ ముందు పార్కింగ్ చేసిన మూడు ద్విచక్రవాహనాలను ఆ లారీ ఢీకొన్నట్లు, దీంతో మూడు వాహనాలు దెబ్బతిన్నట్లు, షాపుల షెటర్స్‌కూడ దెబ్బతిన్నట్లు తెలిపారు. కిరాణషాపు, రియల్‌ఎస్టేట్ ఆఫీస్, ఆటోమొబైల్స్ షాపుల షెటర్స్ దెబ్బతిన్నట్లు తెలిపారు. లారీని అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవర్ నడుపుతూ రావటం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు, డ్యామేజీ కారకుడ్ని తగు చర్యలు తీసుకోవాలని బాధిత ఫిర్యాదుదారులు పోలీసులను కోరారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు ధారాసింగ్

## పేదల హృదయాలలో
# వైఎస్సార్‌ది చెరగని ముద్ర

### వర్ధంతి కార్యక్రమాలలో నేతల నివాళి

**జవహర్ నగర్:** జవహర్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా, కల్లేపల్లి సదానంద్, అనంతలక్ష్మి, మాట్ల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట :** దేవరయాంజాల్ గ్రామంలో మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్ రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్లతో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టి. కందర్ గౌడ్, రామాలయ మాజీ చైర్మన్ పి. లక్ష్మినారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధర్మారెడ్డి, దుర్గయ్య, రాము, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. శామీర్‌పేట చౌరస్తాలోని వైఎస్ఆర్ విగ్రహానికి శామీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క సందీప్ గౌడ్ పూలమాల వేసి అంజలి ఘటించారు. పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ అమలు చేసిన పథకాలు ఎందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు



విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న గురుకుల పాఠశాల హాస్టల్ గది

# గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

### షాద్‌నగర్ నియోజకవర్గంలో తీవ్ర కలకలం
### క్లాస్‌రూమ్‌లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకున్న అశ్విని..
### మృతిపై అనుమానాలు

**షాద్‌నగర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మూడవత్ అశ్విని అనే గిరిజన విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. క్లాస్‌రూమ్‌లోనే ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. ఫ్యాన్‌కు ఉరివేసుకున్న అనంతరం అశ్విని అక్కడే తుది శ్వాస విడిచినట్లు తెలుస్తోంది. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు సమాచారం. ఘటన సమాచారం అందుకున్న షాద్‌నగర్ ఎస్సై సైదులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. అయితే జడ్చర్ల ప్రాంతంలోని ఓ మారుమూల తాండాకు చెందిన విద్యార్థిని అశ్విని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**వేధింపులే కారణమా?**

ఆమె ఆత్మహత్యకు వ్యక్తిగత సమస్యలు కారణమా? లేక పాఠశాలలో ఎవరైనా వేధింపులకు గురిచేశారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ విషయాలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు.

**పోస్టుమార్టం నివేదికపై ఉత్కంఠ**

మరోవైపు అశ్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుటాహుటిన హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యే అంశాలపై ఉత్కంఠ నెలకొంది. అశ్వినిని ఆసుపత్రికి తరలించే సమయానికి ఆమె పరిస్థితి ఏమిటి? ఘటన జరిగిన వెంటనే పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఎప్పుడు సమాచారం ఇచ్చింది? ఘటన స్థలంలో ఏం జరిగింది? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. అదేవిధంగా తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చే ప్రక్రియ, మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించిన విధానం తదితర అంశాలపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. పాఠశాల యాజమాన్యం నుంచి పూర్తి వివరాలు వెల్లడికాకపోవడంతో ఘటనపై మరింత చర్చ జరుగుతోంది.

**మార్కులు తగ్గాయన్న అవమానభారంతోనే?**

కమ్మదనం గురుకుల పాఠశాలలో అసలు ఏం జరిగింది? అశ్విని ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులేమిటి? అన్నది ప్రస్తుతం ప్రధాన ప్రశ్నగా మారింది. అశ్వినికి ఫిజిక్స్‌లో కేవలం 3 మార్కులు వచ్చాయని, పేపర్లను తీసుకున్న ఆమె వాష్ రూమ్‌కు వెళతానని చెప్పి వెళ్లి ఉరి వేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**ఎమ్మెల్యే దిగ్భ్రాంతి..**

మార్కులు పోతే మళ్లీ కష్టపడి చదివి సాధించవచ్చని, కానీ విలువైన ప్రాణాలు పోతే తిరిగి రావని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, మార్కులు తక్కువ వచ్చాయని లేదా మరేదైనా కారణంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో బుధవారం ఇంటర్ సెకండియర్ విద్యార్థిని మూడవత్ అశ్విని తన వసతి గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన గురుకుల పాఠశాలను సందర్శించారు. అధికారులతో కలిసి గురుకులానికి చేరుకున్న ఆయన ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బందితో మాట్లాడి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆర్డీవో సరిత, పట్టణ సీఐ సీతారాం, ఎమ్మార్వో నాగయ్య, ఏవో జ్యోతి తదితర అధికారులతో మాట్లాడి సంఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు.

**ఆన్సర్‌షీట్‌ను మార్చి మళ్లీ రాసినా..**

గురుకులంలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న అశ్వినికి బుధవారం నెలవారీ పరీక్షలు నిర్వహిస్తున్న క్రమంలో కెమిస్ట్రీ సబ్జెక్టులో 23 మార్కులకు గాను మూడు మార్కులు వచ్చాయి. దీంతో ఆమె తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. మార్కుల జాబితా ఇచ్చిన క్రమంలో తన ఆన్సర్‌షీట్‌ను మార్చి మళ్లీ రాసి ఉపాధ్యాయురాలికి అందజేసింది. అయితే ఇప్పటికే మూడు మార్కులు వచ్చాయని, మళ్లీ ఆన్సర్‌షీట్ ఎందుకు రాస్తున్నావని ఉపాధ్యాయురాలు ఆమెకు సూచించినట్లు సమాచారం. మూడు మార్కులు వచ్చాయన్న అవమానభారంతో అశ్విని తన వసతి గృహానికి వెళ్లి పడకగదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.



విద్యార్థులు, హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లవల్లి శంకర్

**తీవ్ర విషాదంలో విద్యార్థినులు**

కొన ఊపిరితో ఉన్న అశ్వినిని గుర్తించిన సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారించారు. అయినప్పటికీ ఎలాగైనా ప్రాణాలు దక్కించుకోవాలనే ఆశతో ఉపాధ్యాయులు ఆమెను మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో గురుకుల సిబ్బంది, విద్యార్థులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనపై ఆర్డీవో సరిత, సీఐ సీతారాం, ఎస్ఐ సైదులు, ఎమ్మార్వో నాగయ్య, ఏవో జ్యోతి తదితర అధికారులు గురుకుల పాఠశాలకు చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు కూడా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించాలి: మాజీ ఎమ్మెల్యే**

విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మార్కులు తక్కువ వచ్చాయని అవమానభారంతో విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తెలిపారు.అశ్విని మృతిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మార్కులు తక్కువ వచ్చాయని అవమానభారంతో కృంగిపోయి అశ్విని ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ఆడపిల్లలు ఎంతో ఆత్మస్థైర్యంతో ఈ సమాజంలో మెలగాలని ఆయన సూచించారు. అశ్వినికి కొంత అనారోగ్య సమస్యలతో పాటు మానసికంగా కృంగిపోయిన పరిస్థితులు ఉండటంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని స్థానిక అధికారులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కాగా, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సీఐ సీతారాం మీడియాకు వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, జీవితంలో ఎదురయ్యే అపజయాలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. మార్కులు తక్కువ రావడం జీవితానికి ముగింపు కాదన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్

# మైనారిటీ మహిళలకు భరోసా

### 278 మందికి రూ.1.39 కోట్ల ఆర్థిక సాయం
### తుర్క కాషా ముస్లిం కమ్యూనిటీకి టూల్ కిట్లు, జనరేటర్ల పంపిణీ
### మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** మైనారిటీ మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని రాష్ట్ర మైనారిటీల సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా యోజన పథకం కింద నిర్వహించిన కార్యక్రమంలో మైనారిటీ వర్గాలకు చెందిన నిరాశ్రయులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, వితంతువులు, అవివాహితులు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు 278 మంది మైనారిటీ మహిళలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.1,39 కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు స్వయం ఉపాధి మార్గంలో ముందుకు సాగేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా తుర్క కాషా ముస్లిం కమ్యూనిటీకి చెందిన స్టోన్ కట్టర్స్ పేద కుటుంబాలు రాతి కోత పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో,వారి జీవనోపాధిని మెరుగుపరచి ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఈ సందర్భంగా తుర్క కాషా ముస్లిం కమ్యూనిటీకి ఒక్కోటి రూ.60 వేల విలువ చేసే 13 టూల్ కిట్లు, జనరేటర్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆధునిక పరికరాల సహాయంతో వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. మైనారిటీ వర్గాల అభివృద్ధి, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూత అందించి వారిని స్వావలంబులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే,పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్,షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య,ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఇతర కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.అలాగే జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. కిరణ్మయి, రంగారెడ్డి జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కె. నవీన్ కుమార్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మైనర్‌దేవ్‌పల్లిలో యువకుడు దారుణ హత్య

**మైనర్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పాతకక్షలు కారణంగా పల్లె చెరువు వద్ద ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం తెల్లవారు జామున మైలార్‌దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం పాతబస్తీ అలీనగర్‌కు చెందిన ఖాజా సోహెల్ (26) కొంత మందితో కలిసి బుధవారం తెల్లవారు జామున 2.30 గంటల సమయంలో పల్లె చెరువు వద్దకు వెళ్లాడు.గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఖాజా సోహె ల్‌ను కత్తులతో పొడిచి హత్య చేశారు.పాత కక్షలతోనే ఖాజా సోహెల్ ను హత్య చేసి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.ఇప్పటికే కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిసునతన్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పిస్తున్న జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్

## ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురు వయ్య గౌడ్ సూచించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లోని టి.చైతన్య స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ గోపగాని గురువయ్యగౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులు, ప్రజలు సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలని, సురక్షితమైన ఆన్‌లైన్ విధానాలను పాటించాలని ఆయన సూచించారు. అనుమానస్పద లింకులు, ఫోన్‌కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. వ్యక్తిగత బ్యాకింగ్ వివరాలను, ఓటిపిలను, పాస్‌వర్డ్‌లను అపరిచితులతో పంచుకోవద్దని అన్నారు. ట్రాఫిక్ నిబం ధనలను తప్పనిసరిగా పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పోలీసు సిబ్బంది, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ఎక్స్ రోడ్స్ కారిడార్ రెడీ

### నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:**

ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగులు వేస్తూ రూ.620 కోట్లతో నల్గొండ ఎక్స్ రోడ్స్ సైదాబాద్, ఐఎస్ సదన్ ఓవైసీజంక్షన్ కారిడార్‌ను గురు వారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నట్లు జిల్లా ఇంచార్జ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుందని తెలిపా రు.రూ. 620 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టి న ఈ ప్రాజెక్టు మొత్తం 3.23 కిలోమీటర్ల పొడ వు ఉండగా, ప్రధాన వయాడక్ట్ 2.53 కిలోమీ టర్లు, ఐఎస్ సదన్ జంక్షన్ నుంచి 200 మీటర్ల అప్ ర్యాంప్ నిర్మించారు. చంచల్‌గూడ, సైదాబా ద్, ఐఎస్ సదన్ ప్రాంతాలను కలుపుతూ ఈ కారిడార్ నిర్మాణం జరిగింది. ఈ కారిడార్ ద్వారా నల్గొండ ఎక్స్ రోడ్స్ నుంచి ఓవైసీ ఆసుపత్రి వరకు సిగ్నల్ రహిత ప్రయాణం సాధ్యమవు తుందని తెలిపారు. చంచల్‌గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రయాణ సమయం సుమారు 30 నిమిషాల వరకు ఆదా అవుతుందని, వాహ నాలు నిలిచిపోయే సమయం తగ్గడం వల్ల ఇంధ న వినియోగం, వాయు కాలుష్యం కూడా తగ్గు తాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను ఆధునిక, సమర్థవంతమైన ట్రాఫిక్ వ్యవస్థ కలిగిన నగరంగా తీర్చిదిద్దడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఫ్లైఓవర్లు, వంతెనలు, కాన్ఫ్లిక్ట్ ఫ్రీ కారిడార్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

# వెయ్యి రోజుల పాలనలో దగా పడ్డాం

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పోరుబాట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంలో, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ గులాబీ దళం ఉమ్మడి రంగారెడ్డి వ్యాప్తంగా సమరశంఖం పూరించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం అన్ని నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల నాయకత్వంలో భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలతో ప్రధాన రహదారులు దద్దరిల్లాయి. 420 అడుగుల భారీ బ్యానర్లు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే బాకీ కార్డుల ప్రదర్శనలతో పట్టణాలన్నీ గులాబీమయంగా మారాయి. తాండూరు నుంచి వికారాబాద్ వరకు, పరిగి నుంచి ఘట్కేసర్ వరకు ప్రతి ప్రాంతంలోనూ బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

తాండూరులో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, శంషాబాద్ ధర్నాలో పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, పరిగిలో కొప్పుల మహేష్ రెడ్డి, కొడంగల్‌లో పట్నం నరేందర్ రెడ్డి, ఘట్కేసర్‌లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, షాద్‌నగర్‌లో వై.అంజయ్య యాదవ్, వికారాబాద్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మేతుకు ఆనంద్ తమ నిరసన గళాన్ని వినిపించారు. అక్రమ కేసులు, వేధింపులకు భయపడేది లేదని, రైతులు, నిరుద్యోగులు, మహిళలకు కాంగ్రెస్ బాకీ పడిన ప్రతి హామీని నెరవేర్చే వరకు విశ్రమించేది లేదని నేతలు హెచ్చరించారు. జవహర్ నగర్‌లో బాకీ కార్డుల పంపిణీని కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొనగా, యాచారంలో గురువారం కూడా రైతుల ధర్నా కొనసాగుతుందని పార్టీ వర్గాలు ప్రకటించాయి.

### కాంగ్రెస్ బాకీలన్నీ వసూలు చేస్తాం

**తాండూరు:** పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాసం నుండి ఇందిరాచౌక్ వరకు 6 గ్యారెంటీలు, 420 హామీల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు కాంగ్రెస్ పడ్డ ప్రతి బాకీని వసూలు చేసే వరకు పోరాటం ఆగదని, అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని రోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### కెసిఆర్ నాయకత్వాన్ని జనం మళ్లీ కోరుతున్నారు

**శంషాబాద్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో నిర్వహించిన మహా ధర్నాకు బీఆర్ఎస్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ముఖ్యఅతిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని కార్తిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కోలన్ ప్రదీప్ రెడ్డి, జనార్దన్, రాహుల్ అప్పా, మహేష్ యాదవ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులే ధర్నాలకు దిగే పరిస్థితి వచ్చింది

**శామీర్‌పేట:** శామీర్‌పేట మండలం తూంకుంట రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు భారీ నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. డీసీఎంఎస్ వైస్ చర్మన్ ఆర్. మధుకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కె. రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన సమైక్య, నియంత పాలనగా మారిందని, ప్రభుత్వ ఉద్యోగులే ధర్నాలకు దిగే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

### గులాబీ మయంగా ఆమనగల్లు

**ఆమనగల్లు :** పట్టణంలో జాతీయ రహదారిపై నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ అనంతరం శ్రీలక్ష్మీ ౖ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, చారగొండ మండలాల నుంచి తరలివచ్చిన జనంతో పట్టణం గులాబీమయమైంది. మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్, గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తూ ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను దగా చేసిందని, రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.

### ఆడపడుచులకు ఇచ్చిన మాట తప్పారు

**పరిగి :** బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ చౌరస్తా నుండి నిరసన ర్యాలీ చేపట్టారు. రైతులు, నిరుద్యోగులు, ఆడపడుచులకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని మహేష్ రెడ్డి దుయ్యబట్టారు.

### ధైర్యం ఉంటే మళ్లీ కొడంగల్ నుంచి పోటీ చేయండి

**కొడంగల్ :** కొడంగల్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంత బజార్ నుండి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ సాగింది. రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాబోయే ఎన్నికల్లో కొడంగల్ నుంచే పోటీ చేసి గెలవాలని, ఇక్కడ కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు.

### 420 అడుగుల భారీ బ్యానర్‌తో ప్రదర్శన

**ఘట్‌కేసర్ :** ఘట్‌కేసర్‌లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో 420 అడుగుల భారీ బ్యానర్‌తో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టర్మినల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ రైల్వే వంతెన పనులను కూడా పూర్తి చేయలేకపోయారని మల్లారెడ్డి విమర్శించారు.

### సర్కారు మెడలు వంచుతాం

**షాద్‌నగర్:** షాద్‌నగర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపుతో నియోజకవర్గం నలుమూలల నుండి శ్రేణులు తరలివచ్చాయి. చౌరస్తాలో 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంజయ్య యాదవ్, వై. రవీందర్ యాదవ్, వంకాయల నారాయణరెడ్డి మాట్లాడుతూ సర్కారు మెడలు వంచి గ్యారెంటీలను అమలు చేయిస్తామని హెచ్చరించారు.

**జిల్లేడు చౌదరిగూడెం:** జిల్లేడు చౌదరిగూడెం నుంచి మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు షాద్‌నగర్ ఆందోళనకు తరలివెళ్లారు.

### ఉద్యోగాలు ఇవ్వకుండా యువతకు వంచన



తాండూరు ర్యాలీలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



శంషాబాద్‌లో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి



తూంకుంటలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు





ఆమనగల్లులో సమావేశానికి హాజరైన అభిమానులు, మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత ఉప్పల వెంకటేశ్

**వికారాబాద్ :** వికారాబాద్‌లో న్యూ గంజ్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు చేపట్టిన నిరసన ర్యాలీలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ రాక, ఉద్యోగాలు లేక యువత వంచనకు గురైందని ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.

### ప్రజలకు బాకీ కార్డులు అందజేస్తూ నిరసన

**జవహర్‌నగర్ :** మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ప్రజలకు బాకీ కార్డులు అందజేస్తుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని కావ్య తేల్చిచెప్పారు.



పరిగి పట్టణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు



జవహర్‌నగర్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట దృశ్యం



కొడంగల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



షాద్‌నగర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



ఘట్‌కేసర్‌లో 420 అడుగుల బ్యానర్‌తో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# ముందు మీరు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పండి

**బిఆర్ఎస్‌కు డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ డిమాండ్**

**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పదేళ్ళ పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయ కులు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమ లు చేశారో ముందు సమాధానం చెప్పాలని వికారా బాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ సవాల్ విసిరారు.

బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యాక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారా సింగ్ బిఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ పదేళ్ళ పాటు తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ నాయ కులు ఇప్పుడు ప్రజలను నమ్మించేందుకు కొత్త నాట కాలు చేస్తు ర్యాలీల పేరుతో అబద్ధపు ప్రచారాలకు పాల్ప డుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్‌పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తాం దూరు అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే తాండూరు అని పేర్కొంటు ప్రజల మధ్య ఉండే కాంగ్రెస్ నాయ కత్వానికి తాండూరు ప్రజలు ఎప్పుడు అండగా నిలుస్తారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు - 1000 రోజుల ప్రజాప్రభుత్వ పాలనకు మధ్య అభివృద్ధిపై జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు.

# పేదల హృదయాలలో వైఎస్సార్‌ది చెరగని ముద్ర

(మొదటి పేజీ తరువాయి)

వై.శంకర్ గౌడ్, ఎం.మహేందర్ యాదవ్, డి.అనిల్ కుమార్, బి.కిషోర్ యాదవ్, డి.సాయిబాబు, ఎస్. మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్:** వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ పెద్దేముల్ మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. సాగునీటి ప్రాజెక్టులు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ప్రజల హృదయాలలో వైఎస్సార్ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.

పెద్దేముల్ మండలం తిరసాన్పల్లి గ్రామంలో సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంక్షేమ పథకాల అమలులో రాజశేఖర్ రెడ్డి దేశానికే ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు అనీష్, ఉపాధ్యక్షుడు రవీందర్, వార్డు సభ్యుడు కృష్ణ, నాయకులు నాగేష్, రాఘవేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట:** కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమణ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, కె.శ్రీకాంత్ రెడ్డి, పొజెమోని కృష్ణయ్య, మండే వెంకటయ్య, పాండు గౌడ్, హరికిషన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్ గ్రామంలో మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా పేదలకు సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో చిల్కూరి మచ్చేందర్ రెడ్డి, కందుల కుమార్, కొమిరెడ్డి ఉదయకుమార్ రెడ్డి, గాయరు విశ్వనాథం, కంచర్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసరి :** కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మ వద్ద డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జొక్కా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో మల్లీపాదని జంగయ్య యాదవ్, మెదుబోయిన వెంకటేష్, కొండం అంజిరెడ్డి, కడపాల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ :** మేడ్చల్ టెక్పోస్ట్ వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు ప్రభాకర్ గౌడ్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

**కుల్కచర్ల :** కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ, బహుజన, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేపట్టిన కార్యక్రమాలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు భరత్ కుమార్, వెంకటయ్య గౌడ్, గడ్డం వెంకటయ్య, నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు మనసాని రామ్ రెడ్డి మాట్లాడుతూ, పాదయాత్ర ద్వారా రైతులు, పేదల కష్టాలను తెలుసుకుని 108, ఆరోగ్యశ్రీ, 2 రూపాయిలకే కిలో బియ్యం, పింఛన్లు, ఉచిత విద్యుత్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న రైతు పక్షపాతి వైఎస్సార్ అని కొనియాడారు. ఇదే సందర్భంగా తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.



మేడ్చల్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

### శత్రువులు కూడా అభినందించే గొప్ప నాయకుడు

**షాద్‌నగర్:** శత్రువులు కూడా అభినందించే గొప్ప నాయకుడు వైఎస్సార్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కొనియాడారు. అదేవిధంగా తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహా నాయకుడు వైయస్ రాజశేఖర రెడ్డి అని మరో నేత స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నూతన వైయస్ విగ్రహాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి గ్రామాల నుండి పెద్ద ఎత్తున వైయస్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.


దశదినకర్మ



కీ॥శే॥ గొల్లగూడెం లక్ష్మమ్మ (మాజీ సర్పంచ్)
గ్రా॥ రుద్రారం, మం॥ షాబాద్, జి॥ రంగారెడ్డి
మరణం: 24.08.2026

మంచికి మారుపేరుగా నిలిచి అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించి ఎందరో జీవితాలలో వెలుగులు నింపి వారి బాగుకు భవిష్యత్తుకై బాటలు వేశారు. మీ ఆకస్మిక మరణం తీరని లోటు, మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...

భర్త: గొల్లగూడెం లక్ష్మారెడ్డి

కుమారులు - కోడళ్ళు:
గొల్లగూడెం కీ॥శే॥ జంగారెడ్డి - చంద్రకళ
గొల్లగూడెం యాదిరెడ్డి (సర్పంచ్) - పావని

కూతుర్లు - అల్లుళ్ళు:
వినోద - కీ॥శే॥ కృష్ణారెడ్డి
అమృత - హన్మంత్ రెడ్డి

మనుమలు - మనుమరాళ్ళు: హరీశ్వర్ రెడ్డి- స్వాతి, సహస్విత్ రెడ్డి, హరిస్మిత, మనస్విని

కార్యస్థలం: తేది: 03.09.2026న గురువారం నాడు స్వగ్రామమ షాబాద్ మండలం రుద్రారం గ్రామంలో దశదినకర్మ జరుపబడును



ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు

## పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కేశంపేట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు అనుమ గళ్ళ రమేష్ పేర్కొన్నారు. కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ గ్రామంలో పాప కంటి శిరీష నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందాని, ప్రతీ పేదవానికి సొంతిల్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అఖిల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి నిర్దావెల్లి గ్రామ సర్పంచ్ చేదురువల్లి భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ రావుల పెంటయ్య ముదిరాజ్, ఫిషర్మెన్ కమిటీ సభ్యులు తుమ్మల గోపాల్ ముదిరాజ్, ధనరాజ్ రెడ్డి, అంజయ్య, ప్రకాష్, దర్శన్, అజార్, కోదూరు నర్సింలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

## కన్నుల పండువగా ఈదమ్మ బోనాలు

**కేశంపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో బుధవారం శ్రీ ఈదమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా సాగాయి. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, మంగళహారతులు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల నడుమ బండి బోనం, బోనాలను తలపై ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఊరేగింపు అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి, ధూప దీప నైవేద్యాలు నివేదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షుడు రమేష్‌కుమార్ తదితరులు

## రోడ్లను బాగుచేయించడంలో శ్రద్ధ ఏది?

**పూడూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** స్థానిక సమస్యలపై పోరాటం చేస్తున్న బిజెపి నాయకులపై అక్రమకేసులు బనాయించడం అధికార కాంగ్రెస్‌పార్టీకి తగదని వికారాబాద్ జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు రమేష్‌కుమార్ హితవు పలికారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి-లాల్‌పహాడ్ ఆర్‌అండ్‌బి రోడ్డుతోపాటు, చెన్‌గోముల్ పంచాయతీరాజ్ రోడ్డు, ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పత్రికా ప్రకటనలకు ఇచ్చిన ప్రాధాన్యత, పాడైన రోడ్లను బాగుచేయించడంలో లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారంకోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన వ్యక్తులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. అదేవిధంగా పాఠశాల చుట్టుపక్కల పరిశుభ్రతలేదని, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న చెట్లను, పిచ్చి మొక్కలను వెంటనే తిలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని, ప్రజా సంక్షేమంకోసం పోరాడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్, జిల్లా బిజెపి ఐటి ఇంచార్జి రవీందర్, జిల్లా నాయకులు కన్నపయ్యోల్ల రాజు, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.




హ్యాకథాన్‌లో పాల్గొన్న అధ్యాపకబృందం

## విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలి

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఇంజనీరింగ్ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ జేవీఆర్ రవీంద్ర అన్నారు. ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026లో భాగంగా బుధవారం కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన 350 మంది విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 21 విభిన్న అంశాలలో విన్నూత్న, సాంకేతిక ఆధారిత పరిష్కారాలను కనుగొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జే.కృష్ణ చైతన్య, ఎస్.నవ్య, డాక్టర్ ఇంజా నాగభీమలింగేశ్వరరెడ్డి, శివకుమార్‌కేస్కర్, అరుణ్ ప్రశాంత్, అజ్మత్, సూర్యప్రకాశ్, మనోజ్‌కుమార్ విద్యార్థులను ప్రోత్సహించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో నాణ్యమైన ఆరోగ్యసేవలు అందిస్తున్నట్లు భరోసా కల్పిస్తూ మరింత విశ్వాసం పెంచటానికి కృషి జరుగుతుందని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.ఆనంద్ తెలిపారు. బుధవారం మేడ్చల్ జిల్లా కుశాయిగూడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. సాదారణ తనిఖీలకు భిన్నంగా డాక్టర్ కె.ఆనంద్ లతమ హోదాను పక్కన పెట్టి స్వయంగా వైద్యుడిగా రోగు లకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.



రోగులకు పరీక్షలు చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆనంద్

# స్పీకర్ సార్.. జర చూడండి



11 నెలల క్రితం స్పీకర్ చేతులమీదుగా ఆవిష్కరించిన శంకుస్థాపన శిలాఫలకం



గుంతల మయంగా ఉన్న దోర్నాల రోడ్డు





కంకర తేలిన ఎబ్బనూరు-మున్నూరు సోమరం రోడ్డు

**పునాది రాళ్లతో ఆగిపోతున్న అభివృద్ధి పనులు**

**కోట్లాది రూపాయల నిధులిచ్చినా కదలని యంత్రాంగం**

**శంకుస్థాపనల హడావుడికి పరిమితమవుతున్న ప్రజాప్రతినిధులు**

**పనులు వేగవంతం చేయడంలో ఉదాసీనత**

**అస్తవ్యస్తంగా గ్రామీణ రోడ్లతో అగచాట్లు**

**ధారూర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ధారూర్ మండలంలో గ్రామీణ రహదారుల పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. రూ.కోట్లు మంజూరై, ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. మరోవైపు కొన్ని ముఖ్యమైన రోడ్లు ప్రతిపాదనల దశలోనే నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు, రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మండలంలోని ప్రధాన మార్గాల దయనీయ పరిస్థితిపై స్థానికుల నుంచి వ్యక్తమవుతున్న ఆవేదన వివరాలు ఇలా ఉన్నాయి.

**11 నెలల క్రితం ధారూర్ స్టేషన్ రోడ్డుకు శంకుస్థాపన చేసినా..**

వికారాబాద్ నుంచి ధారూర్ స్టేషన్ వరకు మోమిన్ కలాన్, నాగారం మీదుగా సాగే కీలకమైన రహదారి కోసం గత ఏడాది ఏప్రిల్ నెలలో రూ.90 కోట్లు మంజూరయ్యాయి. స్వయంగా శాసనసభ్యులు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ పనులకు శంకుస్థాపన కూడా చేశారు. కానీ, ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ధారూర్ నుంచి నాగారం, మోమిన్ కలాన్, మోమిన్ కుర్దు వరకు రోడ్డంతా పూర్తిగా ధ్వంసమైంది. కనీసం రోడ్డుపై పడిన పెద్ద పెద్ద గుంతలను పూడ్చే నాథుడే కరువయ్యారు.

**గతుకుల రోడ్లపై దినదిన గండంగా ప్రయాణం**

గుంతలమయమైన రోడ్ల కారణంగా రాత్రి సమయాల్లో ప్రయాణం ప్రాణాల మీదకు వస్తోంది. చీకట్లో గుంతలు సరిగ్గా కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కింద పడి గాయాలపాలవుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి.

**నర్సాపూర్ రోడ్డుకు రూ.1.80 కోట్లు మంజూరైనా..**

మండల పరిధిలోని నర్సాపూర్ గేట్ నుంచి నర్సాపూర్ వరకు ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతిని కంకర తేలిపోయింది. దీంతో వాహనాలు నడపడం నరకప్రాయంగా మారింది. ఈ రోడ్డు కోసం రూ.1.80 కోట్లు మంజూరైనప్పటికీ, పనులు ఇంకా ప్రారంభం కాలేదు. నిధులు మంజూరైనా పనులు చేపట్టకపోవడంపై గ్రామస్తులు, స్థానిక నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులు, ప్రజలను వేధిస్తున్న

**ఎబ్బనూరు-మున్నూరు సోమరం దారి గతీ ఇంతే**

కేవలం ప్రధాన రహదారులే కాకుండా గ్రామాల మధ్య రాకపోకలు సాగించే అంతర్గత దారులు కూడా అధ్వానంగా మారాయి. ఎబ్బనురు గ్రామం నుంచి మున్నూరు సోమరం వెళ్లే మార్గంలో రోడ్డంతా కంకర తేలిపోయి ప్రయాణానికి పూర్తిగా యోగ్యంగా లేకుండా పోయింది. ఈ దారి గుండా పొలాలకు వెళ్లే రైతులు, ఇతర పనులపై రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

గత ప్రభుత్వాల కాలంలోనూ గ్రామీణ రోడ్లను పట్టించుకోలేదన్న అసంతృప్తి ఉండగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ పరిస్థితి మారకపోవడంపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్పీకర్ సారూ..స్పందించరూ

కొన్ని రోడ్లు మంజూరై శంకుస్థాపనలకే పరిమితం కాగా, మరికొన్ని రోడ్లు అసలు మంజూరే కాలేదు. ఇప్పటికైనా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఐఈటీఈ విద్యార్థి ఫోరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

## సాంకేతిక, పరిశోధనలపై దృష్టి సారించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** విద్యార్థులు అకాడమిక్ పరిజ్ఞానంతో పాటు నూతన సాంకేతికతలు, పరిశోధన, ఆవిష్కరణలు, ప్రాజెక్టుల రూపకల్పన, ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని న్యూఢిల్లీ ఐఈటీఈ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ ఎ.సర్వేశ్వరరావు అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కేపీఆర్‌ఐటీ)లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఈటీఈ) స్టూడెంట్స్ ఫోరం (ఐఎస్‌ఎఫ్) ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి న్యూఢిల్లీ ఐఈటీఈ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ ఎ.సర్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఐఈటీఈ స్టూడెంట్స్ ఫోరంను ప్రారంభించారు. ఐఈటీఈ హైదరాబాద్ వైస్ చైర్మన్ ఐఈఈటీజీఎస్సీ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ బి.బ్రహ్మారెడ్డి, గౌరవ కార్యదర్శి కెవిఎన్ ఎస్పిపిఎల్.నరసింహం గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్యశ్రీ, సీఈఓ సిడి.నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనాథ్ కశ్యప్, వైస్ ప్రిన్సిపాల్ వై.విశ్వశ్రీ, ఈసీఈ విభాగాధిపతి అనిల్ కుమార్, అధ్యాపకులు, ఐఈటీఈ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## శంషాబాద్‌లో మౌలిక వసతులపై సమీక్ష

**శంషాబాద్ సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన రెండవ సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యలు, మండల అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చతో కొనసాగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా సమస్యలు, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షి ంచారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధి కారులు, ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కా రానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభు సాగర్, డీఎల్పీవో ఎంపీవో రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## కాగ్నా నీటి పథకాన్ని అడ్డుకునేందుకు కుట్ర

### టిఆర్ఎస్‌పై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ధ్వజం

**తాండూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి పాలకవర్గం సహకరించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 18అంశాలతో కూడిన ఎజెండాపై కౌన్సిల్‌లో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. తాండూరు పట్టణ అభివృద్ధితో పాటు తాగునీటి సమస్య, విద్యా వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో తాండూరు పట్టణానికి శాశ్వతంగా తాగునీరు అందించేందుకు రూ.110కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తాండూరు ప్రజలకుత తాగునీరు అందించే కాగ్నా తాగునీటి పథకాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పథకాలకు మద్దతుగా నిలవాల్సిన ప్రతిపక్షాలు, వాటికి తూట్లు పొడిచే విధంగా బీఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. గత 30సంవత్సరాలుగా కాగ్నా నీరు కొడంగల్ ప్రాంతానికి వెళ్తున్నాయని, ప్రస్తుతం ఉన్న తాగునీరు పథకం మరింత పురోగతి సాధించేలా ప్రభుత్వం ద్వార అదనపు నిధులు తీసుకురావడం జరిగిందని వివరించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎక్కడికి వెల్లలేదని, తాండూరులోనే నిర్మించి చూపిస్తామని స్పష్టం చేశారు. కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూ యూనిట్ కూడా ఏర్పాటు చేయలేకపోయారని, కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలుకూడా సక్రమంగా అందించలేకపోయారని, వారి భద్రతకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కౌన్సిల్ సమావేశం అంటే ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారాలు కనుగొనే వేదిక కావాల, విమర్శలు.. ప్రతి విమర్శలతో కాలయాపన చేసే వేదికగా మారకూడదని సూచించారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో శిలాఫలకాలు వేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శిలాఫలకాల కంటే అభివృద్ధికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ రాకేష్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీవర్ధన్ రెడ్డి

## పరకాల అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

**షాద్‌నగర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు వీరోచితంగా పోరాడారని, ఈ పోరాటంలో అనేకమంది తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పేర్కొన్నారు. పరకాలలో స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులకు నివాళులర్పించేందుకు తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ బూర నర్సింహగౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద సంఖ్యలో పరకాలకు బయలుదేరుతూ ఆయన స్థానికంగా మాట్లాడారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రలో పరకాల ఘటనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్యాన్ని ప్రకటించేందుకు ప్రజలు సమావేశమైన సమయంలో రజాకార్ల దాడి జరిగిందని, ఈ ఘటనలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అందుకే పరకాల ఘటనను ప్రజలు దక్షి ణ జలియన్‌వాలాబాగ్‌గా స్మరించుకుంటున్నారని అన్నారు. పరకాల అమరవీరుల త్యాగం తెలంగాణ విమోచన పోరాట చరిత్రలో అత్యంత కీలకమైనదని, వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

## బ్రోకర్ల మాటలతో మభ్య పెడతారు

### రెవెన్యూ వర్గాల ద్వారానే సమస్యను పరిష్కరించుకోండి

### అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సూచన

**షాద్‌నగర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో భూముల రీ సర్వే కార్యక్రమాలను త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తహసిల్దార్‌లకు సూచించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తహసిల్దారులతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయనలో మాట్లాడారు. ప్రతి డివిజన్లోనూ భూముల రీ సర్వే, ఇతర రెవెన్యూ అంశాలపై రివ్యూ సమావేశాలు నిర్వహించి అధికారులను అప్రమత్తం చేస్తున్నామని వెల్లడించారు. 60 మంది రెవెన్యూ సిబ్బంది నెలకు 560 ఎకరాల చొప్పున సర్వే చేపడతారని స్పష్టం చేశారు. భూభారతి, 22 ఏల విషయంలో భూ యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రోకర్లను సంప్రదించవద్దని అదనపు కలెక్టర్ సూచించారు. వారి మాటలతో మభ్యపెట్టి మోసాలు చేస్తారని, తమ సమస్యలు రెవెన్యూ అధికారులను కలవడం ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. షాద్‌నగర్ డివిజన్ పరిధిలో నూతన డీలర్ల ఏర్పాటు కూడా జరుగుతుందని, త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. లక్ష్మీ ద్రదేవిపల్లి రిజర్వాయర్ కు సంబంధించి త్వరలోనే భూసేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఇక రేడియాల రహదారికి సంబంధించి ఐదు ఎకరాలు మినహా ఎలాంటి ఇబ్బంది లేదని, చర్చల ద్వారా ఈ ఐదు ఎకరాల సేకరణ కూడా పూర్తి చేసి పనులు కొనసాగిస్తామని వెల్లడించారు.

## బిజెపి కార్యాలయంపై దాడికి నిరసన



అలియాబాద్‌లో దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ యువ నాయకులు దాడి చేయటాన్ని ఖండిస్తూ మేడ్చల్ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్షులు కైర యాదగిరి ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపాల్టీ కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి నాయకులు సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిజెపి కార్యాలయంపై జరిగిన దాడిని, అదే విధంగా నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షుని ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయటాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఖండిస్తూ సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు తెలిపారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆ తరువాత సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్షులు కైర యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయంపై, బిజెపి నాయకులపై దాడులు చేయటం కాంగ్రెస్ నాయకులు పాల్పడటం బెదిరింపులకు గురిచేయటం ఎంత వరకు సబబు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా పోరాడాలి తప్ప దాడులను పునరావృతం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు మాట్లాడుతూ రాజకీయాల్లో అధికారాలు శాశ్వతం కాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి పార్టీకి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందన్నారు. బిజెపి నాయకుల గొంతును దాడులతో అణచివేయలేరని, శాంతియుత వాతావరణంను కాపాడాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి పి.విక్రమ్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కౌన్సిలర్ కైర గణేష్, మున్సిపాల్టీల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, టి.నరేందర్‌గౌడ్, యువమోర్చ అధ్యక్షులు శరత్‌కుమార్, జిల్లా ఎస్సీమోర్చ ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతులను పీడిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



వినతి పత్రం అందజేస్తున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న అర్హత కలిగిన ప్రైవేట్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి, భూభారతి రికార్డుల్లో అవసరమైన సవరణలు చేసి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో షాద్‌నగర్ లీఆర్వీ, సబ్ రిజిస్ట్రార్ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 22ఏ జాబితాలో తమ భూములు ఉండటంతో రైతులు రిజిస్ట్రేషన్, క్రయ విక్రయాలు, ఇతర భూ లావాదేవీలు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితాలో కొనసాగించడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తున్న రైతులను కొంతమంది అధికారులు, సిబ్బంది లంచాల పేరుతో వేధిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సమస్య పరిష్కారం కోసం లక్షలాది రూపాయలు లంచాల రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి ఉంటే, దీనిపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. భూభారతి ద్వారా భూ రికార్డుల సవరణకు అవకాశం ఉన్నందున, 22ఏ జాబితాలో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు.

రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా పారదర్శకంగా, అవినీతి రహితంగా భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా టీఎస్ మోర్చ అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, జిల్లా కార్యదర్శి ఈసునాతి శ్రీనివాస్, షాద్‌నగర్ నియోజకవర్గ ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నర్సింహ యాదవ్, కొత్తూరు మండల అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డి, సర్పంచులు రాజు నాయక్, బోయ అశోక్, బీజేపీ సీనియర్ నాయకులు, శ్యామ్ సుందర్ రెడ్డి, అంజయ్య, నరేందర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, భాస్కర్ పటేల్ ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## ఎనిమిది నెలలుగా చీపుళ్లు లేవ్..

**మేడ్చల్, సెప్టెంబరు 2. ప్రభాతవార్త:** నగరం నిద్ర లేవక ముందే పట్టణాలను శుభ్రం చేసే తమకు భద్రత కరువైందని, ప్రభుత్వం నుండి అందాల్సిన చేతి గ్లౌస్, చీపుర్లు, సబ్బులు తదితర వసతులు గత ఎనిమిది నెలల నుండి అందడం లేదని పారిశుద్ధ్య కార్మికులు ఆరోపిస్తూ మేడ్చల్ సర్కిల్ గుండ్లపోచంపల్లి డివిజన్‌లో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుండి తమకు రోడ్లు ఊడ్చేందుకు చీపుర్లు, మురుగు ఎత్తి వేయడానికి గ్లౌసులు, సబ్బులు, నూనె, బెల్లం తదితర వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ లో విలీనం జరిగినా తమకు మున్సిపల్ పాలనలో ఇచ్చే వేతనాలు మాత్రమే ఇస్తూ దానిలో కూడా పన్నుల పేరుతో నెలకు రూ.500 ల కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి తమకు సరైన వసతులు కల్పించి, కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు. కాగా కార్మికుల సెమ్మెకు మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి మద్దతు పలికి కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.



ధర్నాకు మద్దతు పలుకుతున్న బిజెపి నేత మోహన్‌రెడ్డి

# చెరువు తూములకు మరమ్మత్తు పనులు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దెబ్బతిన్న చెరువు తూములకు మరమ్మత్తు పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సాగునీటిపారుదల డిఈఈ అంజనేయులు తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ లక్ష్మీనారాయణచెరువు తూములను బుధవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. చెరువుతూములు దెబ్బతినడంతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా అంచనాలు వేస్తున్నారని ఈమేరకు తూములను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూముల మరమ్మత్తు పనుల సమయంలో చెరువు నీటిని సంరక్షించే విధానంపై చర్చించారు. ఇరిగేషన్ ఏఈఈలు మౌనిక, సహకార సంఘం డైరెక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బింగి యుగంధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


చెరువుతూములను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

# అంసాన్ పల్లిలో భూముల రీసర్వేకు శ్రీకారం

**దుద్యాల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దుద్యాల్ మండల పరిధిలోని అంసాన్‌పల్లి గ్రామంలో భూముల రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. వికారాబాద్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 70 రెవెన్యూ గ్రామాలను రీసర్వేకు ఎంపిక చేయగా, దుద్యాల్ మండలంలోని అంసాన్‌పల్లి, చిల్ముల్ మైలార్, మంచన్‌పల్లి గ్రామాలు ఎంపికైనట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు. గ్రామ సర్పంచ్ జెల్ల పుష్పమ్మ, తహసీల్దార్ కిషన్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ మధుసూదన్‌రెడ్డి పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అంసాన్‌పల్లి గ్రామ పరిధిలోని సుమారు 567 ఎకరాల భూమిని సమగ్రంగా రీసర్వే చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో వ్యవసాయ భూములు, పట్టా భూములు, అసైన్డ్ భూములు తదితర భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూమి హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను రికార్డులతో సరిపోల్చనున్నట్లు పేర్కొన్నారు. భూ రికార్డుల్లో స్పష్టత, హద్దుల నిర్ధారణ, భవిష్యత్తులో భూ వివాదాలకు అడ్డుకట్ట వేయడమే రీసర్వే ప్రధాన ఉద్దేశమని అధికారులు వివరించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను సిద్ధంగా ఉంచుకుని సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ శివకుమార్, ఆర్ఐ నవీన్‌కుమార్, జీపీఓలు, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గ్రామసభలో రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్న అధికారులు

# విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణీ

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 2 , ప్రభాతవార్త :** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాను అందిస్తున్నామని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ ప్రధానోపాధ్యాయుడు మారోజు ప్రకాష్ అన్నారు. బుధవారం పాఠశాలలో పూర్వ విద్యార్థి గుర్రంపల్లి గ్రామానికి చెందిన యెంకపల్లి మహేష్ తన తల్లిదండ్రులు దివంగత యెంకపల్లి లక్ష్మమ్మ, దివంగత యెంకపల్లి సత్తయ్య జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు వివిధ రంగుల హౌస్ కమిటీ దుస్తులను ఉచితంగా అందజేశారు. అలాగె ఎపిసి చైర్‌పర్సన్ కుమ్మరి మంజుల పాఠశాలలో అవసరమైన సివిల్ పనుల మరమ్మతుల కోసం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించినట్లు ఆయన తెలిపారు. దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు దాతలు చేస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి విద్యను అభ్యసిస్తూ క్రమశిక్షణతో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగళి శేఖర్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.


పంపిణీ చేస్తున్న దాతలు

# కళ్యాణ మండపం కోసం భూమిపూజ

**మోమిన్ పేట్ , సెప్టెంబర్(2):** శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య బుధవారం కళ్యాణమండపం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ మా తనయుడు ఆర్ అరుణ్ కుమార్ సూచన మేరకు, ఎన్నో రోజుల నుండి దేవాలయంలో పేదల పెళ్లిళ్లకు శుభకార్యాలకు కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు గుర్తు చేయగా శ్రావణమాసంలో భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుండి 25 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ దేవాలయం కు మి పూజ చేయడం జరిగింది వేలాదిమంది భక్తులు వచ్చి పోతుంటారని వారి కార్యక్రమాల కోసం ఈ కార్యక్రమంలో శుభకార్యాల కోసం చేసుకోవడానికి కళ్యాణ మండపం లేకపోవడం వల్ల ఈ కార్యక్రమంలో వచ్చే భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానిక సర్పంచ్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ యాదవ్,జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే యాదగిరి యాదవ్, బీసీ సంఘాల నాయకులు రాజేందర్ ,అనంతయ్య బిజెపి మండల అధ్యక్షులు ఆశిరెడ్డి గ్రామ సర్పంచ్ మోమిన్ పేట గ్రామ సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ గ్రామస్తులు ఆయా గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సిఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా.. లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించి, వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. లబ్ధిదారుల్లో చాకలి పుష్పమ్మ నాగేష్‌కు రూ.17 వేల, చందుగారి భూపతిరెడ్డికి రూ.37 వేల, బొగురాం యాదయ్య యాదవ్‌కు రూ.58 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, వార్డు సభ్యులు వట్టెల మల్లేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మీ ్మకాంత్ రెడ్డి, సురేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, బక్కరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలపై ముఖ్యమంత్రి వైఖరిని మార్చుకోవాలి

**మోమిన్‌పేట్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 42, శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులు ర్యాగ కృష్ణయ్య, జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్, అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మోమిన్‌పేట మండల పరిధిలోని తమ స్వగ్రామం రాళ్లగుడిపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42, శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు గతంలో ఉన్న రిజర్వేషన్లను తగ్గించి, మున్సిపల్ ఎన్నికల్లోనూ బీసీలకు అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. మంత్రివర్గంలో 9 బీసీలకు ఇవ్వకుండా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉండగా, కేవలం 3 కే అవకాశం కల్పించి, ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించడం ద్వారా బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని అన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు, సమాచార శాఖ కమిషనర్లు, కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ తదితర కీలక పోస్టుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో బీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖలో కీలక అధికారుల నియామకాల్లోనూ బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు.బీసీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి, సర్పంచులు మహిపాల్, రాజు చౌహాన్, బీసీ సంఘం నాయకులు లక్ష్మయ్య, మండల భా జా పా అధ్యక్షులు ఆశిరెడ్డి, రామ్, గోపాల్ యాదవ్, భీమ్‌రాజు, లింగం, అశోక్, బక్క కృష్ణ, పివీ దాస్, అనంతి, రామచందర్, వంశీ, ఇతర బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




రాములుకు నియామకపు పత్రాలను అందజేస్తున్న తీన్మార్ మల్లన్న

## టిఆర్‌పి మండల అధ్యక్షుడిగా రాములు

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 2 , ప్రభాతవార్త :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడిగా రాములు నియమితులైనట్లు బుదవారం తెలిపారు.

మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన రాములు టీఆర్‌పి రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న చేతుల మీదుగ నియామకపు పత్రాలను అందుకున్నారు. తనపై ఎంతో నమ్మకంతో మండల భాద్యతలు అప్పజెపినందుకు పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఆంక్షలు దళిత క్రైస్తవులకే ఎందుకు?

**కేశంపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** మతం మారిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు లేని ఆంక్షలు మతం మారిన కేవలం దళితులు క్రిస్టియన్‌లోకి మారితే ఎస్సీ హోదా, రిజర్వేషన్లు రద్దు అవుతా యని అసమాన తల నిర్మూలన రాష్ట్ర కోశాధికారి ఎర్ర కృష్ణ మోహన అన్నారు. కేశంపేట మండల పరిధిలోని వేముల్ నర్వ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాం గంలోని ఆర్టికల్ 25 మత స్వేచ్ఛకు సుప్రీంకోర్టు తీర్పురాజ్యాంగ వ్యతిరేకమని దళితులు ఏ మతంలో ఉన్న వారికి వివక్ష అసమా నతలు పోవడం లేదన్నారు.

## రైతు సదస్సును విజయవంతం చేయండి

**కొందుర్గు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులల్లో వ్యవసాయ విధ్వంసం పై ఈనెల మూడో తేదీన మండల కేంద్రంలో ని జి.ఎం. పటేల్ ఫంక్షణాల్లో నిర్వహిస్తున్న షాద్నగర్ నియోజకవర్గం స్థాయి రైతు సదస్సును విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సీనియర్ నాయకులు ఎ దిరా రామకృష్ణలు మండల ప్రజలను కోరారు.

బుధవారంనాడు వారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి,ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, సింగిల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంస్థల కమిటీల కార్యవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.


మాట్లాడుతున్న టిఆర్ఎస్ నేతలు
శ్రీధర్ రెడ్డి, రాజేష్ పటేల్

## విజయవంతమైన పశువైద్య శిబిరం

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 2 , ప్రభాతవార్త :** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరం విజయవంతంగ ముగిసింది. గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర పశువాభివృద్ధి సంస్థ , పశువైద్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో గర్భకోశ పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 90 సాధారణ పశులకు వైద్యం చేశారు. అలాగె 21 పశువులకు గైనకాలజీ కేసులను పరిశీలించారు. పశువుల ఆరోగ్య సమస్యలు, సంతానోత్పత్తికి సంబంధించిన సమస్యలను గుర్తించి ఆయా సమస్యలకు అనుగుణంగా అవసరమైన చికిత్సలు మందులు తగిన వైద్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ నరసింహారెడ్డి, పశువైద్య శాఖ సిబ్బంది వెంకటేష్, ఆకాష్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వెంకటేష్, గోపాలమిత్రలు మహేంద్ర, శ్రీను, దయానందు పాల్గొన్నారు.


పాల్గొన్న ఎల్కగూడ సర్పంచ్ బందయ్యతో వైద్య సిబ్బంది

## సొసైటీ సిబ్బందికి కంప్యూటర్ శిక్షణ

**ధారూర్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ధారూర్ మండలం ధారూర్ సహకార సంఘానికి చెందిన అబ్దుల్ నయీం డిప్లొమా ఇన్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్ (డీసీఎం), కంప్యూటర్ అప్లికేషన్స్ (సీఏ) ఆరు నెలల ప్రత్యేక కోర్సులకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగనుంది. సహకార సంఘం విధులతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఈ కోర్సు దోహదపడుతుందని సంఘం అధ్యక్షులు సభ్యులు తెలిపారు. తమ సంఘం నుండి అబ్దుల్ నయీం ఈ శిక్షణకు ఎంపిక కావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత నేర్చుకున్న అంశాలను సంఘం అభివృద్ధికి, సభ్యుల సేవలందించ డానికి పూర్తిగా ఉపయోగిస్తానని ఈ సందర్భంగా అబ్దుల్ నయీం పేర్కొన్నారు.




## ఘనంగా ‘వెయ్యి రోజుల’ సంబురం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. పోచారం డివిజన్ నారపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేశ్ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్టీ నాయకులు వివరించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఉమ్మడి ఏపీ సిఎం స్వర్గీయ వైయస్ఆర్ వర్థంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి, పోల్యూషన్ బోర్డు సభ్యుడు ఎం. శరత్‌చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, మాజీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంటు మెట్టు గణేశ్ యాదవ్, భోజిరెడ్డి, ఎస్సీసెల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఏర్ర మాధవిరాజు, డివిజన్ కాంగ్రెస్ కార్యదర్శి పసులాది నర్సింగ్ ముదిరాజ్, బిఎన్. రెడ్డి, కె. వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

## మృతునికి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** తెనుగు గూడెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సత్యనారాయణ కుటుంబ సభ్యులకు టెన్త్‌క్లాస్ పూర్వ విద్యార్థులు 60వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. పోచారం డివిజన్ తెనుగు గూడెం గ్రామానికి చెందిన చింత కాయల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు పదవ తరగతి కొర్రెముల జడ్పీ పాఠశాలలో చదువుకున్నట్లు తోటి పూర్వ విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థులంతా కలిసి కాంగ్రెస్ డివిజన్ కార్యదర్శి పసులాది నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మృతుడు సత్యనారాయణ భార్య కల్యాణికి 60 వేల రూపాయల నగదు అందజేసినట్లు తెలిపారు. మృతుడు బీదవాడు కావడంతో భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో పూర్వ విద్యార్థులు పగిడిమర్రి రాజు, సుధాకర్, దామోదర్, సత్తిరెడ్డి, వేణు, ఆనంద్, ఐలేశ్ తదితరులున్నారు.


హన్మంతుని సన్మానిస్తున్న జిహెచ్‌ఎం, ఉపాధ్యాయులు

## విద్యార్థుల వికాసమే లక్ష్యంగా.. హన్మంతు సేవలు

**దుద్యాల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దుద్యాల్ మండలం హకీంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ హన్మంతు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జీహెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయ బృందం, సహచర ఉపాధ్యాయులు ఏపిపిసి చైర్మన్ చెన్నమ్మ పాల్గొని హన్మంతును ఘనంగా సన్మానించారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి, పాఠశాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.


మైండ్ ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థులు,అసోసియేట్ డైరక్టర్ మల్లేశ్

## విద్యార్థులకు జీవన నైపుణ్యాలు అవసరం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** విద్యార్థులు అకడమిక్ విద్యతో పాటు మానసిక ఆరోగ్యం, సామాజిక బాధ్యత, నాయకత్వం జీవన నైపుణాల్యపై అవగాహన కల్గించేందుకు మైండ్ ఎక్స్‌పో 2026 వంటి కార్య క్రమాలు యువతకు దోహదపడుతాయని అనురాగ్ యూనివర్శిటీ అసోసియేట్ డైరక్టర్ ఎన్ఎస్ఎస్ అండ్ ఎసీసీ హెడ్ సి. మల్లేశ్ అన్నారు. వెంకటాపూర్ ఏయూలో మైండ్ ఎక్స్‌పో 2026 కార్యక్రమం ఈ నెల 4 వ తేది వరకు మూడు రోజుల పాటు జరుగనుంది. మానసిక ఆరోగ్యం, మైండ్ వెల్‌నెస్, సామాజిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న మైండ్ ఎక్స్ పోకు మొదటి రోజున ఎన్ఎసీసీ సెల్ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసోసియేట్ డైరక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం, సంబంధాలు,వ్యక్తిగత శ్రేయస్సు, జీవన నైపుణ్యాలపై నిపుణుల సూచనలు, కౌన్సిలింగ్ అవగాహన కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎసీసీ విద్యార్థులు, అధ్యాపకులు, యూనివర్శిటీ సిబ్బంది పాల్గొన్నారు.


స్కూల్ క్యాబినెట్ ఎన్నికల్లో ఓటు వేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తికి

## స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

**దుద్యాల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించేందుకు చిల్ముల్ మైలార్ పీఎంశ్రీ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 సంవత్సరానికి స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవులకు జరిగిన ఎన్నికల్లో ఎంఈఓ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అవుటి శేఖర్, కోశాధికారి నర్సిరెడ్డి, ఏపీసీ చైర్మన్, సర్పంచ్ బాలప్ప, ఉపసర్పంచ్ లక్ష్మీ ్మతో పాటు వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ఓటింగ్‌లో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.

## యంఆర్‌పిఎస్ సభను విజయవంతం చేయాలి

**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదిన వరంగల్‌లో నిర్వహించే యంఆర్‌పిఎస్ సభను విజయవంతం చేయాలని మండల ఇంచార్జ్ స్వామిదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యంఆర్‌పిఎస్ మండల ఇంచార్జ్ స్వామిదాసు మాదిగ, మండల అధ్యక్షులు మామిడి సురేష్ మాదిగ, అధికార ప్రతినిధి అనిల్ మాదిగ మాట్లాడుతూ యంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు వరంగల్‌లో జరగబోయే సభకు జిల్లా నాయకులు, ఇంచార్జ్‌లు, యంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాలు,ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ అనుబంద సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతు ర్యాలీని విజయవంతం చేయాలి

**కుల్కచర్ల, సెప్టంబరు 2 ప్రభాతవార్త :** ప్రభుత్వానికి వ్యతిరేక రైతు ర్యాలీ వియవంతం చేయాలని మాజి రైతు బంధు అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోమాట్లాడుతూ. .వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పాడుతుంటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. కరెంటు కోతలను నిరసిస్తూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేసేందుకు నిర్వహించనున్న రైతు ర్యాలీని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యపై ప్రభుత్వంపై ఇత్తిడి తీసుకువచ్చేందుకు చేపడుతున్న రైతు ర్యాలీకి మండలంలోని అన్ని గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్

## నేడు యాచారంలో బిఆర్ఎస్ ధర్నా

**యాచారం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, రైతులకు చేసిన మోసాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు యాచారం లో భారీ ఎత్తున రైతుల ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మండల కమిటీ పేర్కొన్నారు. ఈ పోరుబాట కార్యక్రమంలో బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని వారు విమర్శించారు.